### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

# జగ్జీవన్ రామ్ జయంతి



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాన మంత్రి, ప్రముఖ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతిని కుప్పం మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, దళితుల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జిమ్ దాము, మున్సిపాలిటీ, సచివాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుప్పంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
ప్రజల సమస్యలను నేరుగా పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కుప్పం ఎంఫిడిఓ కార్యాలయంలో నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించ బడుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రాజెక్ట్ డైరెక్టర్‌కు వినతుల రూపంలో సమర్పించవచ్చు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేలా చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు. కాబట్టి కుప్పం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు.

### నేడు హిందూపురంకు ఎమ్మెల్యే

# నందమూరి బాలకృష్ణ రాక.



**హిందూపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
ప్రముఖ సినీ నటుడు హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సోమవారం హిందూపురంకు రానున్నారు. సోమవారం సాయంత్రం నూతనంగా కొనుగోలు చేసిన పోలీసు వాహనాలను సీఐలుకు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. అదే విధంగా పట్టణంలోని జెవిఎస్ ప్యాలెస్‌లో లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ అభిలాష్ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

### ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సత్యవేడు శాసనసభ్యులు



**సూళ్లూరుపేట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
సత్యవేడు నియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తెలుగుదేశం పార్టీ ప్రముఖ పారిశ్రామికవేత్త కొండేపాటి గంగా ప్రసాద్‌కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రేపు జరగబోవు జన్మదిన కార్యక్రమాలకు విచ్చేయుటకు వీలుగాని ఎడల ఈరోజు సూళ్లూరుపేట జి.వి.ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత ప్రముఖ పారిశ్రామికవేత కొంగే కొండేపాటి గంగాప్రసాద్‌కు తన స్వగృహము అయినటువంటి సూళ్లూరు పేటలో స్వయంగా కోనేటి ఆదిమూలం ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదిమూలం తనయుడు నారాయణవనం జడ్పీటిసి కోనేటి సుమన్‌తో పాటు సత్తివేడు నియోజక వర్గానికి చెందిన ముఖ్య నేతలు ఆదివారం కలసి శాలువాలు మాలలతో సత్కరించి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### అమరావతి శాశ్వత రాజధాని పట్ల

# ఎస్ఆర్ పురం మండలంలో సంబరాలు

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**




ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పట్ల ఎస్ఆర్‌పురం మండల పుల్లూరు క్రాస్ తెలుగు దేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో వివిధ పుష్పాలతో జై అమరావతి లోగో ఏర్పాటు చేసి క్యాండిల్ వెలిగించి జై అమరావతి అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ పురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు మాట్లాడుతూ.. ఈ చారిత్రాత్మక విజయం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి అంకితం అవుతుందని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అమరావతి రైతులను మహిళలను నానారకాలుగా ఇబ్బంది పెట్టి కేసులు పెట్టి వేధించడం జరిగింది ఈ తుగ్లక్ పాలన అంతమవడంతో కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని అమరావతి రావడం ఒక చారిత్రాత్మకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకుడు బాలాజీ నాయుడు, మహిళా నాయకురాలు కుమారి, జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి తరుగు పూర్ణిమ బాబు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ జలంధర్ నాయుడు కటికిపల్లి బాబు నాయుడు లక్ష్మయ్య, బల్ల దేవరాజుల నాయుడు శ్రీహరి రెడ్డి రమేష్ గజేంద్ర వంశీ ముని రత్నం రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పి4, సంజీవిని నీ ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లండి

### కుప్పం అభివృద్ధి పై ఆరాధించిన సీఎం

### కలిసికట్టుగా పార్టీని మరింత బలపరచండి.. కుప్పం నేతలతో ముఖ్యమంత్రి సమావేశం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
పి4, సంజీవిని కార్యక్రమాన్ని ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని కుప్పం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర అభివృద్ధికి ఈ కార్యక్రమం కీలకమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో కుప్పం తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పి4, సంజీవిని కార్యక్రమం ద్వారా ప్రజలకు అందించే సేవలు మరింత సమర్థవంతంగా చేరాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలు అన్ని గమనిస్తుంటారు గత ఐదేళ్ల పాలనపై ప్రజలు తీర్పు మనకు ఒక ఉదాహరణగా తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మీ ప్రవర్తన బాగుంటే ఆ ఇంపాక్ట్ నాపై ఉంటుందన్నారు. అందరూ కలిసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. గత ఐదేళ్ల పాలనలో రెస్కోలో జరిగిన అవినీతిపై రెస్కో చైర్మన్ ప్రతాప్ ముఖ్యమంత్రికి వివరించారు. రెస్కోపై వస్తున్న పలు అంశాలను ప్రజలకు క్లుప్తంగా చెప్పాల్సిన బాధ్యత మీపై ఉందని ముఖ్యమంత్రి సూచించారు. కుప్పం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను ఆర్థికంగా ఆదుకుంటానన్నారు. నేతలు, కార్యకర్తలు ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు సహకారంతో వ్యాపారాలు చేసుకుంటే ప్రజల్లో గౌరవం, విలువ పెరుగుతుందన్నారు. కుప్పంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. కుప్పం నియోజకవర్గంలో పనిచేస్తున్న అధికారుల పనితీరుపై ఆరాధించరు. ప్రభుత్వ నిబంధనలో ప్రకారం క్వారీలు నిర్వహించాలని అలా కాకుండా అక్రమ కార్యాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వివిధ హోదాల్లో ఉన్న వారిపై వచ్చిన రిపోర్టును స్వయంగా ముఖ్యమంత్రి చదివారు. కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు రాజగోపాల్ మొదటి స్థానంలో ఉన్నట్లు చెప్పారు. క్లస్టర్ సోమశేఖర్ మొదటి స్థానంలో ఉన్నారని, వీరితోపాటు మరి కొంతమంది వివిధ స్థానాల్లో ఉన్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, రెస్కో చైర్మన్ ప్రతాప్ కుమార్, గవర్నమెంట్ హాస్పిటల్ వైస్ చైర్పర్సన్ భాగ్యలక్ష్మి తెలుగులో, మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, కడ అడ్వైజర్స్, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలు, తదితరులు ఉన్నారు.

### వైయస్సార్సీపి కార్యకర్తకు నివాళులర్పించిన

# యువ నాయకుడు సతీష్ రెడ్డి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
ఎస్ఆర్ పురం మండలంలోని పొదలపల్లి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్త సీ.కే. బాబు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. సమాచారం అందుకున్న వైఎస్ఆర్సిపి యువ నాయకుడు, సామాజిక సంఘసంస్కర్త మాజీ విఆర్వో చిరంజీవి రెడ్డి తనయుడు సతీష్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి కృషిచేసి వైఎస్ఆర్సిపి జెండా మోసిన కార్యకర్తలు కోల్పోవడం బాధగా ఉందన్నారు. అన్ని విధాలుగా బాధిత కుటుంబ సభ్యులకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా మృతి చెందిన సి.కే . బాబుకు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని అందులో పెద్దమ్మాయని తాను దత్తతకు తీసుకొని ఉన్నత విద్య అభ్యసనకు తాను కృషి చేస్తానని తెలిపారు. అనంతరం బాధ్యత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు వెంకటాపురం మాజీ సర్పంచ్ ఏకాంబరం, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

### కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి

# నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
వెదురుకుప్పం మండలం పెరుమాళ్లపల్లి గ్రామ కమిటీ టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి మామ, వెదురుకుప్పం జడ్పీ హైస్కూల్ కమిటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి నాన్న కానాల. కృష్ణారెడ్డి కర్మక్రియల్లో వెదురుకుప్పం టీడీపీ మండల అధ్యక్షుడు మోహన్ మురళి,క్లస్టర్ కన్వీనర్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెరుమాళ్ల పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణా రెడ్డి, పచ్చికాపల్లం గ్రామకమిటీ అధ్యక్షుడు జయరామిరెడ్డి,బూతు కన్వీనర్ శ్రీరాములు నాయుడు, టీడీపీ గ్రామ కమిటీ ప్రధానకార్యదర్శి వెంకటేష్, గుణశేఖర్ రెడ్డి, శివారెడ్డి, గాంధీ, రాజేంద్రులు కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానికంగా టీడీపీ నాయకులు శ్రద్ధాంజలి తెలిపారు.

# నాగరత్నమ్మ మృతికి ఎమ్మెల్యే సంతాపం

**గంగవరం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్05:**



గంగవరం మండలం ఏదూరు గ్రామానికి చెందిన ఏ.మోహన్ రామిరెడ్డి భార్య అమూరి నాగర త్నమ్మ ఏ చిన్నపాపక్క మృతి పట్ల పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి మరియు ఆయ న సతీమణి రేణుకా రెడ్డి తమ సంతాపాన్ని తెలియజేశారు. గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగరత్నమ్మ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల టీడీపీ నాయకులతో కలసి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబీకులను పరామర్శించి సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డితో పాటు పలువురున్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119 జయంతి



**తిరుపతి, చిత్తూరుఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
తిరుపతి అర్బన్ తహసిల్దార్ ఆఫీస్ నందు వీఆర్వో అసోసియేషన్ తిరుపతి డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు జి చంగల్ రాయలు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. తహసీల్దార్ సురేష్ బాబు,డిప్యూటీ తాసిల్దార్ కిరణ్ కుమార్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ. మండల సర్వేయర్,ఆర్ ఎస్డిటి వీఆర్వోలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే విజయశ్రీ ఆధ్వర్యంలో

# బైక్ ర్యాలీ, క్యాండిల్ ప్రదర్శన



**సూళ్లూరుపేట,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
అమరావతికి చట్టబద్ధ హోదా లభించిన సందర్భంగా సూళ్లూరుపేటలో శనివారం సాయంత్రం సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ నాయకత్వం వహించారు. హోలీక్రాస్ సర్కిల్ నుంచి భారీ బైక్ ర్యాలీ ప్రారంభమైంది. జై అమరావతి నినాదాలతో ర్యాలీ పట్టణ వీధుల గుండా సాగింది. పాల్గొన్న కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ముందు కు కదిలారు. ర్యాలీ ఆర్టీసీబస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు చేరుకుంది. అక్కడ క్యాండిల్ ప్రదర్శన నిర్వహించి అమరావతికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇది ప్రజల విజయమని పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధికి ప్రభుత్వం కట్టు బడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

### సీఐ జయచంద్ర హెచ్చరిక




**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఏప్రిల్ 05:**
శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, ప్రతిఒక్కరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని రేణిగుంట అర్బన్ సిఐ జయచంద్ర స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పరిధిలోని రౌడీ షీటర్లకు, అనుమానితులకు, ఆయన ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు యంత్రాంగం నిరంతరం నిఘా ఉంచుతుందని,పాత నేరస్తులు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకోవాలని సూచించారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా వారిపై కఠినమైన పి.డి యాక్ట్ ప్రయోగిస్తామని హెచ్చరించారు. నేర ప్రవృత్తిని వీడి, కుటుంబ సభ్యులతో కలిసి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన హితవు పలికారు. ముఖ్యంగా ఎన్నికల సమయం లేదా ఇతర కీలక సందర్భాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ తనిఖీలు, కౌన్సెలింగ్ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,సంబంధిత వ్యక్తులు పాల్గొన్నారు.

